# SELF ASSESSMENT TERM 1 MODEL PAPER - 2024 - 2025
## తెలుగు

తరగతి : 3 వ ] (గరిష్ఠ మార్కులు : 50) [ సమయం : $2\frac{1}{2}$ గం॥

| విద్యా ప్రమాణాలు | I వినడం మాట్లాడటం | II చదవడం వ్యక్తపరచడం | III పదజాలం | IV స్వీయ రచన | V సృజనాత్మకత | VI ప్రశంస | VII భాషాంశాలు | మొత్తం |
|---|---|---|---|---|---|---|---|---|
| కేటాయించిన మార్కులు | 8 మౌఖికం | 10 | 10 | 5 | 5 | 2 మౌఖికం | 10 | 50 |
| పొందిన మార్కులు | | | | | | | | |
| గ్రేడు | | | | | | | | |

విద్యార్థి పేరు : GSRINFO-www.gsmaths.in .......... క్రమ సంఖ్య : ....................


## I. వినడం - ఆలోచించి మాట్లాడటం - : (8 మార్కులు) మౌఖికం

1. తెలుగు తల్లిని అందాల నిండు జాబిల్లి అన్నారు గదా! నిండు జాబిల్లిని చూస్తే మీకు ఏమి అనిపిస్తుందో చెప్పండి. 5

2. మీకు తెలిసిన ఏదైనా హాస్యకథను చెప్పండి. 3

## II. చదవడం - వ్యక్తపరచడం : (10 మార్కులు)

3. కింది చిత్రాలకు వాటి పేర్లను జతపరచండి. 1

అ)  పడవ

ఆ)  కడవ

4. 'ల్లి' అక్షరం చివరగా ఉన్న పదం రాయండి. 1

తల్లి, చెల్లి

[ Turn Over

1

5. 'తెనుంగు' పదానికి ప్రాసపదం రాయండి.

అనుంగు

1


6. కింది సంఖ్యావిశేషణ పదాలు చదవండి. కింది విధంగా రాయండి.

1వ - ఒకటవ / ఒకటో    చదవండి చదవండి ఒకటోసారి చదవండి.


2వ - రెండవ / రెండో    చదవండి చదవండి రెండోసారి చదవండి.


3వ - మూడవ / మూడో    చదవండి చదవండి మూడోసారి చదవండి.


7. కింది వాక్యాలను చిత్రాల ఆధారంగా చదవండి, బొమ్మకు తగిన పదం రాయండి. 4

అ) అమల  చదువుతున్నది. అమల పుస్తకం చదువుతున్నది

www.apbadi.net

ఆ) బుట్టలో  ఉన్నాయి. బుట్టలో పండ్లు ఉన్నాయి

ఇ) పాప కాలి  ఘల్లుమన్నాయి. పాపకాలి గజ్జెలు ఘల్లుమన్నాయి

ఈ) నేను  లో ఊరికి వెళ్ళాను. నేను బస్సులో ఊరికి వెళ్ళాను.

8. కింది పొడుపు కథలను చదవండి. జవాబులు రాయండి. 2

అ) చెయ్యని కుండ పొయ్యని నీళ్ళు
వెయ్యని సున్నం తియ్యగనుండు

కొబ్బరికాయ

[ Contd... 3rd

ఆ) పైనొక పలక కిందొక పలక
పలకల నడుమ మెలికల గిలక

నాలుక

## III. పదజాలం : ( 10 మార్కులు)

9. కింది వాక్యంలో గీతగీసిన పదం మార్చి అదే అర్థం వచ్చేలా వాక్యం మరల రాయండి. 1

జాతరకు జనులు ఎక్కువగా వచ్చారు.

జాతరకు జనాలు ఎక్కువగా వచ్చారు

10. 'తళతళ' 'చకచక' వంటి జంట పదం రాయండి. 1

మిలమిల

11. కింది వాక్యంలో గీతగీసిన పదానికి వచనం మార్చి వాక్యం మరల రాయండి. 1

GSRINFO- www.gsrmaths.in

పిల్లలు మైదానంలో గట్టిగా కేక వేశారు.

పిల్లలు మైదానంలో గట్టిగా కేకలు వేశారు

12. 'బట్టలు' పదానికి సొంతవాక్యం రాయండి. 1

మా అమ్మ పండుగకు కొత్త బట్టలు కొన్నది

13. 'గణగణ' జంట పదానికి సొంతవాక్యం రాయండి. 1

బడి గంటలు గణగణా మోగాయి.

14. క్రింది వరుసలలో సంబంధం లేని పదాన్ని గుర్తించి దానికి ◯ చుట్టండి. 2½

| | | | | |
|---|---|---|---|---|
| అ) | పుస్తకం | పెన్సిలు | బలపం | జామపండు |
| ఆ) | రామచిలుక | ఏనుగు | పిచ్చుక | నెమలి |
| ఇ) | ఆవు | మేక | బాతు | ఎద్దు |
| ఈ) | చింతపండు | అరటిపండు | దానిమ్మపండు | బొప్పాయిపండు |
| ఉ) | బెండకాయ | తోటకూర | గోంగూర | పాలకూర |

15. ఇచ్చిన ఆధారాలతో ఖాళీలు నింపి పదాలు రాయండి. 2½

అ) బావి


ఆ) పది వందలు

ఇ) చేతులు - ఏక వచనం

www.apbadi.net

ఈ) వెన్నను కాచితే వచ్చేది


ఉ) తవ్వే కొద్దీ పెరిగేది




నుయ్యి
వెయ్యి
చెయ్యి
నెయ్యి
గొయ్యి

## IV. స్వీయరచన : ( 5 మార్కులు)

16. కింది పదాల ఆధారంగా 'వర్షం'కు సంబంధించిన రెండు వాక్యాలు రాయండి. 2




అ) వర్షం వల్ల వీధులు బురదతో నిండిపోయాయి.

ఆ) వర్షం వల్ల కాలువలు జోరుగా పారుతున్నాయి.

17. నాజర్ తన అమ్మా, నాన్నల గురించి ఏం చెప్పారో రాయండి. 3

నాజర్ తండ్రి షేక్ మస్తాన్, తల్లి బీనాబీ. వీరు ఆరుగాలం, (సంవత్సరమంతా) ఎండనకా, వాననకా అలుపు - సొలుపు లేకుండా కష్టపడేవారని చెప్పాడు.


GSRINFO-www.gsrmaths.in

## V. సృజనాత్మకత : ( 5 మార్కులు)

18. అ) చెట్టు ఆత్మకథను పొడిగించి రాయండి. 3

నేను నీడను ఇస్తాను.

1) నేను పండ్లు ఇస్తాను
2) నేను కలపను ఇస్తాను.
3) నేను ఆకులను ఇస్తాను



2

ఆ) మీకు నచ్చిన పువ్వు బొమ్మ గీసి, రంగులు వేయండి.

VI. ప్రశంస : (2 మార్కులు) (మౌఖికం)

19. 'మంచి బాలుడు' గేయంలో బాలుడు ముసలమ్మకు సహాయం చేసి మంచి పని చేశాడు కదా! మీరు ఏయే మంచి పనులు చేస్తారో చెప్పండి. 2

VII. భాషాంశాలు : (10 మార్కులు)

20. కింది పదాలలో హ్రస్వాలు, దీర్ఘాలతో మొదలయ్యే పదాలను గుర్తించి పట్టికలో రాయండి. 2

www.apbadi.net

అల, ఈగ, ఆట, ఇల

| హ్రస్వాలు | దీర్ఘాలు |
|---|---|
| అల | ఈగ |
| ఇల | ఆట |

21. కింది వాక్యాలు చదవండి సరైన చోట (,) కామా, (.) ఫుల్‌స్టాప్ ఉంచి వాక్యం రాయండి. 2

అ) అడవిలో కుందేలు తాబేలు పందెం వేసుకున్నాయి

అడవిలో కుందేలు, తాబేలు పందెం వేసుకున్నాయి

ఆ) చెరువులో కప్పలు చేపలు ఉన్నాయి

చెరువులో కప్పలు, చేపలు ఉన్నాయి

22. కింది వాక్యాలను సరైన చోట (?) ప్రశ్నార్థకం, (!) ఆశ్చర్యార్థకం గుర్తు ఉంచి మరల వాక్యాలు రాయండి. 2

అ) గీతా నీ ఊరు ఏది

గీతా! నీ ఊరు ఏది?

ఆ) లతా నీవు ఎక్కడికి వెళ్తున్నావు

లతా! నీవు ఎక్కడికి వెళ్తున్నావు?

23. కింది వాక్యాలలో నామవాచక పదాలు రాయండి. 4

అ) రామచిలుక, పావురం ఎగురుతున్నాయి.

రామచిలుక, పావురం

GSRINFO-www.gsrmaths.in

ఆ) గణపతి, శ్రీను ఆడుకుంటున్నారు.

గణపతి, శ్రీను

ఇ) అతడు పుస్తకం, పెన్సిల్ కొన్నాడు.

పుస్తకం, పెన్సిల్

ఈ) కుక్క, పిల్లి పరుగెడుతున్నాయి.

కుక్క, పిల్లి